సౌ భాగ్యనగరిలో.. తారకమంత్రం

హైదరాబాద్ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర కీలకం

- హైదరాబాద్ నవనిర్మాణానికి అనేక ప్రణాళికలు అమలు
- నగర రూపురేఖలు మార్చిన ఎస్ఆర్డీపీ, ఎస్ఎన్డీపీ పథకాలు
- ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, నాలాల పునరుద్ధరణతో.. ట్రాఫిక్, వరద సమస్యలు పరిష్కారం
- విశ్వనగరానికి తీసిపోని విధంగా మౌలిక వసతులు
- 9ఏళ్లలో 45 ప్రాజెక్టులను దిగ్విజయంగా పూర్తిచేశాం
- హైదరాబాద్ ఖ్యాతిని పెంచుతున్న పెట్టుబడుల వెల్లువ
- కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తాం
- 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్

సిటీబ్యూరో, నవంబర్ 3(నమస్తే తెలంగాణ): ''హైదరాబాద్.. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్నది. ట్రాఫిక్ రహిత రవాణా సదుపాయాల కోసం చేపట్టిన ఎస్ఆర్డీపీతో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు అందుబాటులోకి వచ్చాయి. లోతట్టు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చేపట్టిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలనిస్తున్నది. ఇప్పటికే నగరంలో 70శాతం మేర వరద ముంపు తగ్గింది''అని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత హైదరాబాద్ ఊహించని స్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులు, వరల్డ్ క్లాస్ కంపెనీలతో హైదరాబాద్ ఖ్యాతి మరింత పెరుగుతుండగా, భూములకు భారీ డిమాండ్ వస్తుందన్నారు.

ఎటు చూసినా.. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు

హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహానగరంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం, ప్రతిపక్షాల తీరుపై స్పందించారు. కేటీఆర్ సారథ్యంలో హైదరాబాద్ నవనిర్మాణం జరిగిందన్నారు. ఆయన పనితీరుకు నిదర్శనంగా నిలిచేలా స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్ మెంట్ ప్రాజెక్టు, స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు మారాయన్నారు. ఈ రెండు ప్రాజెక్టులకు రూపకల్పన చేసి హైదరాబాద్ నగరంలో మెరుగైన రవాణా సదుపాయాలు, వరద ముంపును తగ్గించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నగరంలో ఎటు చూసినా.. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్ వేలతో రూపురేఖలే మారిపోయాయని చెప్పారు. ఐటీ, ఐటీయేతర రంగాల్లో పెట్టుబడులతో వేలాది మందికి జీవనోపాధి కల్పించే కేంద్రంగా హైదరాబాద్ నిలిచిందన్నారు. నగరానికి నలువైపులా నిర్మిస్తున్న టిమ్స్ లాంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లలో ప్రభుత్వ వైద్యం కార్పొరేట్‌కు దీటుగా ఉంటుందన్నారు. మెరుగైన మౌలిక వసతులు, అంతకు మించిన శాంతిభద్రతలు, సామాజిక భద్రతను నిచ్చే సంక్షేమ పథకాలతో పాటు, రూపాయి ఖర్చు లేకుండా.. అవినీతికి తావు లేకుండా పేదోడి సొంతింటి కలలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలె..

సీఎం కేసీఆర్ విజనరీతో రూపొందించిన పథకాలను కేటీఆర్ సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మరోసారి విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. 60ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ హయాంలోనూ తెలంగాణ ప్రాంతానికి అన్యాయమే జరిగిందన్నారు. అయినా మొక్కవోని దీక్షతో తెలంగాణను అభివృద్ధి చేసుకుంటున్నామని, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా, ఉపాధినిచ్చే కేంద్రంగా నిలిచిందన్నారు. గొప్పలు చెప్పుకునే బీజేపీ చేపట్టిన ఒక్క ఫ్లైఓవర్ కూడా పూర్తి చేయలేదన్నారు. అంబర్‌పేట్ నుంచి ఉప్పల్ వరకు చేపట్టిన ఫ్లై ఓవర్ ఇంకా నిర్మాణంలోనే ఉన్నదని, దీనికి కిషన్ రెడ్డి సమాధానం చెప్పుకోవాలన్నారు. అంబర్‌పేట్ ఫ్లైఓవర్ శంకుస్థాపన తర్వాత మొదలుపెట్టిన ముషీరాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతోపాటు సౌకర్యవంతమైన రోడ్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. 9ఏళ్లలో 45 ప్రాజెక్టులను దిగ్విజయంగా పూర్తి చేసి రవాణా సౌలతులను అభివృద్ధి చేశామన్నారు. లింకు రోడ్లు, ఫ్లైఓవర్లను నిర్మించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు.

ఎన్నికల తర్వాత..
మరో లక్ష డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మిస్తాం

గ్రేటర్‌లో అత్యంత ఖరీదైన ప్రాంతంలో ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి కలల సౌధాలను నిర్మించిందన్నారు. లక్ష ఇండ్లు నిర్మించగా ఇప్పటికే 70వేల ఇండ్ల పంపిణీ పూర్తి చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు తర్వాత మరో లక్ష ఇండ్లను గ్రేటర్ పరిధిలో నిర్మిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన ఇండ్లకు 70శాతం లబ్ధిదారులు చెల్లించేవారని, కానీ ఇక్కడ డబుల్ బెడ్రూం ఇంటితోపాటు లిఫ్టులు, వాటర్ ఫెసిలిటీల కోసం రూపాయి కూడా లబ్ధిదారుల నుంచి వసూలు చేయలేదన్నారు. నిర్మాణం నుంచి పంపిణీ వరకు పకడ్బందీగా చేపట్టామని, అర్హులైన వారికే పంపిణీ చేశామన్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి కొంత అసంతృప్తి ఉన్నప్పటికీ భవిష్యత్తులో ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్క అర్హుడికి చేరుతాయన్నారు. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తున్నారని పనికిరాని ఆరోపణలు ప్రతిపక్షాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎంపికైన లబ్ధిదారులలో అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఒకవేళ అనర్హత కలిగిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు దక్కితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు కీలకపాత్రను పోషించారని, ఇవాళ సుపరిపాలన అందించడంలో జర్నలిస్టుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ జరుగుతుందన్నారు.

సెటిలర్స్ అంతా.. బీఆర్ఎస్ వెంటే...

తెలంగాణ ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలు, కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా బీఆర్ఎస్ వెంటనే ఉన్నారు. ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్‌కు ఎవరూ దూరం కాదన్నారు. సెటిలర్లను కంటికి రెప్పలా.. ప్రభుత్వం కాపాడుకుందని వ్యాఖ్యానించారు. ఇక అక్కడ జరుగుతున్న అంశాల ప్రభావం హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లపై ప్రభావం ఉండదని తెలిపారు. వారంతా తమతోనే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు.

మదీనాగూడలో జోస్ ఆలుక్కాస్

ప్రారంభించిన సినీ నటి పాయల్ రాజ్ పుత్

మదీనాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన జోస్ ఆలుక్కాస్ షో రూంను ప్రారంభిస్తున్న సినీ నటి పాయల్ రాజ్‌పుత్, జోస్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ ఆలుక్కా పాల్ జె ఆలుక్కా, జాన్ ఆలుక్కా

మాదాపూర్, నవంబర్ 3 : మదీనాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన జోస్ ఆలుక్కాస్ నగల షో రూంను సినీ నటి పాయల్ రాజ్ పుత్ విచ్చేసి జోస్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ ఆలుక్కా, పాల్ జె ఆలుక్కా, జాన్ ఆలుక్కాలతో కలిసి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్లు మాట్లాడుతూ అత్యంత నాణ్యత కలిగిన ఉత్పత్తులలో అగ్రగామి జోస్ ఆలుక్కాస్ అని, మహిళలు ఎంతగానో మెచ్చే బంగారు ఆభరణాలు, వజ్రాలను ప్రత్యేకమైన నాణ్యతతో అందిస్తుందని తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నారని చెప్పారు. ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా రూ.50 వేల విలువైన బంగారు ఆభరణాల కొనుగోలుపై ఒక బంగారు నాణేన్ని, వజ్రాలపై 20శాతం తగ్గింపు, ప్లాటినమ్ ఆభరణాలపై 7శాతం రాయితీతో పాటు ప్రతి కొనుగోలుపై వినియోగదారులకు ఒక ఉచిత బహుమతిని ఇవ్వనున్నామని, ఈ ఆఫర్ ఈ నెల 7వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. తమ అన్ని షోరూంలలో దీపావళి ఆఫర్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

వివిధ కోర్సుల ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 3 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య ఎంకామ్, ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బీఎస్సీ, బీకామ్, బీబీఏ, బీఏ తదితర డిగ్రీ కోర్సుల నాలుగో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

దేవరకద్రా - కృష్ణ రైల్వే స్టేషన్ల మధ్య నూతన రైల్వే లైన్

సిటీబ్యూరో, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మునీరాబాద్ – మహబూబ్‌నగర్ రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా దేవరకద్రా – కృష్ణ రైల్వే స్టేషన్ల మధ్యలో నూతన రైల్వే లైన్‌ను శుక్రవారం ప్రారంభించారు. దీంతో సికింద్రాబాద్, హుబ్లీ, గోవా తదితర మార్గాల్లో ప్రయాణించే వారికి దాదాపు 100 కిలోమీటర్ల ప్రయాణ భారం తగ్గుతుందన్నారు.

డ్రైవర్ మృతి.. నివాళులర్పించిన హోంమంత్రి

సిటీబ్యూరో, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ కాన్వాయ్ డ్రైవర్ బసప్ప గత కొన్ని రోజులుగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ.. సికింద్రాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న హోంమంత్రి మహమూద్ అలీ డ్రైవర్ బసప్ప మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
EE, సర్కిల్-29, సికింద్రాబాద్, సికింద్రాబాద్ జోన్ GHMC

ప్రకటన నం. 06/EE-29/SDZ/GHMC/2023-2024, కొటేషన్లు పొందుట కొరకు ప్రకటన తేది: 03.11.2023

సంబంధిత అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్-29, మరియు హెడ్ డ్రాఫ్ట్స్‌మన్, సర్కిల్-29, సికింద్రాబాద్ జోన్, GHMC. క్ర.సం.1, దిగువ తెలిపిన ఐటంల కొరకు అభీకృత డీలర్ల/ ఏజెన్సీల నుండి సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి: జనరల్ ఎలక్ట్రిఫ్-2023 దృష్ట్యా 70- సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం, సికింద్రాబాద్ యొక్క DRC మరియు స్టాంగ్ రూమ్ వద్ద ఏర్పాట్లు కొరకు కొన్ని అవసరమైన ఐటంల కొరకు సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి. వీడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం/ వీడ్ డాక్యులకు ముగింపు తేది & సమయం: 04.11.2023న ఉ. 10.30 గం॥/ 08.11.2023న ఉ. 10.30 గం॥. అధికారి పేరు & చిరునామా సెల్ నం.: O/o. E.E., సర్కిల్-29, GHMC, సికింద్రాబాద్‌లో 08.11.2023న ఉ. 10.30 గం॥ లేదా ఆలోగా సీల్డు కొటేషన్ ధాఖలు చేయాలి. సెల్ నం.: 9963550657, 7331189488. తదుపరి వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం, సర్కిల్-29, సికింద్రాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC (పీటీ సివిల్ కోర్ట్ ఎదురుగా, వెస్ట్ మారేడ్‌పల్లి-500026) నుండి పొందవచ్చును లేదా వివరాలను GHMC వెబ్‌సైట్: http://ghmc.gov.in/ నుండి పొందవచ్చును.

DIPR RO.No. 8228-PP/CL/ADVT/1/2023-24, Dt: 03.11.2023 సం/- ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్,సర్కిల్-29,సికింద్రాబాద్